

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 14 జులై 2025 

పేజీలు 11




రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్‌నాథ్ లింగుట్ల


## సేవలు ఎనలేనివి

జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

- పేదరిక నిర్మూలన దిశగా పిఫోర్ ఫౌండేషన్ అనే విన్నూత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారు
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ అధినేత రమేష్ మానవతవాది తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

5 లో





## పల్లె ప్రజల అమాయకత్వమే

# ఆర్ఎంపీలకు ఆసరా..

అరకొర వైద్యం..ఇష్టారాజ్యం అసలు ఆర్ఎంపీలకు అర్హతలున్నాయా?

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆర్.ఎం.పి వైద్యుడు అంటే రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్. వీరు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించేందుకు శిక్షణ పొందిన వైద్యులు. వీరు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు, కానీ వీరు కొన్ని వైద్య విధానాలలో పరిమితులను కలిగి ఉంటారు. పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆర్ఎంపీలు ఆసరాగా తీసుకుని కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీలు అలోపతి వైద్యం చదివిన ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా వైద్యం చేసేస్తున్నారని మండలం ప్రజలు చర్చించు కుంటున్నారు.ఇలా చేయడం నేరమని తెలిసినప్పటికీ ఏమవుతుందిలే అనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు మండలంలో గుప్పుమంటున్నాయి. సాధారణంగా గ్రామాల్లో జ్వరం, దగ్గు వస్తే స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలను ఆశ్రయిస్తుంటారు. పెద్దపంజాణి మండలం లో సుమారు పదికి పైగా ఆర్ఎంపి క్లినిక్లు నడుస్తున్నాయి.పెద్దపంజాణి మండలంలో ఆర్ఎంపీ వైద్యుల వద్ద ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా పేషెంట్లు కనిపిస్తుంటారు. ఆర్ఎంపీ వైద్యులు రోగులకు వైద్య సంరక్షణ అందించడం, ప్రాథమిక వైద్య చికిత్సలు చేయడం మరియు అవసరమైన మందులను సూచించడం. వీరు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడానికి శిక్షణ పొందినవారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపి వైద్యులు కీలక పాత్ర పోషిస్తారు. వీరు పట్టణ ప్రాంతాలలో వైద్య సేవలు అందుబాటులో లేని ప్రదేశాలలో ప్రజలకు వైద్య సహాయాన్ని అందిస్తారు. అయితే, ఆర్.ఎం.పి వైద్యులు అందించే వైద్య సేవలకు సంబంధించి కొన్ని పరిమితులు ఉన్నాయి,వారు కొన్ని ప్రత్యేక వైద్య కార్యకలాపాలను నిర్వహించడానికి

మిగతా 5లో



2 లో

పూర్వ విద్యార్థుల కలయిక

## ఆత్మీయం.. అద్వితీయం

- పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం.
- 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

శాస్త్రోక్తంగా తిరుమల జీయంగార్ల

## చాతుర్మాస దీక్ష

వివరాలు 8 లో











## పూర్వ విద్యార్థుల కలయిక
# ఆత్మీయం.. అద్వితీయం

**కుప్పం, మేజర్ న్యూస్:** అపూర్వం.. అమోహం.. అద్వితీయం..ఆత్మీయం.. సుమారు 20 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయతకు అంతులేని ఆనందానికి ఆలవాలంగా నిలిచింది.పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం 2005- 2008 విద్యా సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చదివిన విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత తాము చదివిన డాక్టర్ వై.సీ. జెమ్స్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అప్పట్లో డాక్టర్ వైసీ జెమ్స్ రూరల్ పాలిటెక్నిక్ కళాశాలగా ఉండేదని, 2014 సంవత్సరంలో ప్రభుత్వపరమైన తర్వాత కళాశాల పేరు డాక్టర్ వై సి జేమ్స్ యోన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలగా మారింది అని చెప్పారు. తాము చదివే రోజులలో ఇసిఇ బ్రాంచ్ లో 90 మంది విద్యార్థులు ఉండేవారని చెప్పారు. ఆనాడు కళాశాలలోని ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో, అంకితభావంతో విద్యాబోధన చేశారని గుర్తు చేసుకున్నారు. ఆనాటి తమ గురువులు వేసిన పునాది మరియు ఆశీస్సులతో తాము ఈ రోజు ఎంతో ఉన్నత స్థితికి ఎదిగామని సంతోషం వ్యక్తం చేశారు. తాము కళాశాలలో చేరిన కొత్తలో అంతా ఆగమ్య గోచరంగా.. భయంగా ఉండేదని కానీ ఆనాటి తమ గురువులు వెన్నుతట్టి, ధైర్యం చెప్పి ప్రోత్సహించడం వల్ల తాము నీడు ఉన్నత స్థితికి చేరుకోగలిగామని చెప్పారు. తమ చదివిన కళాశాలకు ఎన్‌బిఎ గుర్తింపు రావడం చాలా గర్వంగాను సంతోషంగానూ ఉందన్నారు. విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందించారు. తాము చదివిన కళాశాలకు భవిష్యత్తులో అభివృద్ధికి తామంతా కలిసికట్టుగా తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగన్నాధరావు, ఇసిఇ విభాగ అధిపతి జి రామకృష్ణ రావు, జి ఎన్ రమేష్, షణ్ముగం, వెంకటరమణ,మహేష్, ప్రవీణ్, శిరీష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేసిన గురువులను ఘనంగా సన్మానించారు. గురువులు తమ విద్యార్థులు మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాన్ని ఐటీడీపీ సభ్యుడు వినోద్ కుమార్, రుద్రయ్య, శబరిస్, చౌడప్ప, విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని నిర్వహించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు నియోజకవర్గం గూడూరు అర్బన్ మండల నూతన కమిటీ ఇన్చార్జి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయం నందు అర్బన్ మండల బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అర్బన్ మండలంలో నూతన కమిటీ 62 మందితో ప్రకటించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రధాన కార్యదర్శులుగా పర్చూరు బాలకృష్ణ గౌడ్, రవీంద్రబాబు, టౌన్ ఉపాధ్యక్షులుగాగుంజి శ్రీనివాసరావు, ఐ సురేష్ బాబు, బల్లి ప్రభాకర్ రావు, జీవీ నాయుడు, గుమ్మడి శ్రీనివాస్ యాదవ్, ఎన్ ధనుంజయ, కోశాధికారిగా సిహెచ్ నిరంజన్, కార్యదర్శులు కె భార్గవ్, ఎస్ వినీల తదితరులను ఎన్నుకున్నారు ,మిగిలిన పదవులను కూడా త్వరగా పూర్తి చేయాలని దిశా నిర్దేశము చేశారు. అనంతరం ఎద్దల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ గత ఎన్నికలలో ప్రతి ఒక్కరూ పోటీ చేసే విధముగా ముందుకు రావాలన్నారు. గూడూరు అర్బన్ మండలంలో 18 శక్తి కేంద్రాలు ప్రకటించారు. ప్రతి శక్తి కేంద్రంలో బూతు అధ్యక్షుల్ని ఏర్పాటు చేసి ప్రతి బూతులో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్ ,నగర ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ గౌడ్, రవీంద్రబాబు, నగర ఉపాధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు, ఐ సురేష్ బాబు, కే భార్గవ్, ఎన్ ధనుంజయ, జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు డాక్టర్ మరియుదాస్. నగర మహిళా మోర్చా వి బాలామణి, వాసు నాయుడు, అక్బర్, యువమోర్చ్ శంకర్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ పోటీలలో జిల్లాకు మూడవ స్థానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఏపీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అండర్ 13 ఫుట్బాల్ గవర్నమెంట్ లో తిరుపతి జిల్లా జట్టు మూడవ స్థానం కైవసించేస్తుంది. మూడో స్థానం జట్టులో ఎస్వి క్యాంపస్ స్కూల్ విద్యార్థులు, కేం బ్రిడ్జి, భారతీయ విద్యా భవన్, ఎడిఫై, తాండూరు విద్య సంస్థల విద్యార్థులు ఉన్నారు. రెండు రోజులు పాటు జరిగిన ఈ పోటీలలో సెమీ ఫైనల్లో జిల్లా జట్టు కడప జిల్లాపై విజయం సాధించి మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా మూడో స్థానంలో నిలిచిన క్రీడాకారులను కోచ్ లు వినోద్, రమేష్, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డప్ప అభినందించారు.







# అలరించిన త్యాగరాజ సంకీర్తన

**పలమనేరు, మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ఆదివారం జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సహకారంతో జరిగిన త్యాగరాజ సంకీర్తన కచేరి శ్రోతలను అలరించింది. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు సాయి తేజస్ చంద్రశేఖర్ (గానం) అర్జున్ దినకర్ (వయోలిన్) జి.ఎస్.నాగరాజు (మృదంగం) సుమనా చంద్రశేఖర్( ఘటం) చేసిన కచేరి ఆద్యంతం శ్రోతలను కట్టిపడేసింది. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు మాట్లాడుతూ.... సంగీతానికి అనువైన భాష తెలుగు మాత్రమేనన్నారు. తెలుగు భాషను కాపాడుకున్నప్పుడే సంగీత సాహిత్యాలుమన గలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జె. టి. డి నిర్వాహకులు ధనంజయ, రాఘవేంద్ర, ప్రణమ్య, సాయి తేజస్విని, డాక్టర్ రజని,హరిత, విద్య, నవీన్, శ్రీపురం సీతారామయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, బాలసుందరం, ఎల్లంపల్లి నరేంద్రబాబు, విజయ్ కుమార్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప విద్వాంసులను ఘనంగా సత్కరించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** గడ్డి మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతున్న సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేశ్వరావు కథల మేరకు చౌడేపల్లి పరిధిలోని చిన్న ఎల్లకుంటకు చెందిన గుర్రప్ప 55 వ్యవసాయ కూలీల జీవిస్తున్నాడు. తాగుడుకు బానిసైనా అతన్ని భార్య మందలించడంతో మనస్థాపానికి గురైన గుర్రప్ప గత వారం రోజుల క్రితం పొలం వద్దగల గడ్డి మందును తాగాడు అపస్మారక పరిస్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు మదన పల్లి అటు తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న గుర్రప్ప మృతి చెందాడు ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని తిరుపతిలోనే పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## ఆర్‌ఎక్స్ 135 బైకు అపహరణ

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం పెనుమల్లం గ్రామం ఎం.పవన్ కుమార్ సన్నాఫ్ ఎం. రాము,డోర్ నెంబర్ -1/97 లో నివసిస్తున్నారు. అతను డిక్సన్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 12/7/2025 తేదీ తిరుమల దర్శనార్థం తన నలుపు రంగు యమహా ఆర్ ఎక్స్ 135 బైక్ తో బయలుదేరి రేణిగుంట రైల్వే స్టేషన్ లో ఉదయం 6:25 గంటలకు పార్కింగ్‌లో బైకును పార్క్ చేసి దర్శనార్థం వెళ్లారు. దర్శనం అనంతరం రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకొని తన బైక్ కోసం వెళ్తే అక్కడ తన బైకు కనబడలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బైకును అపహరణ చేశారు. దయచేసి తన బైకును తనకు చేరవేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపంజాణి ,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేటలో ప్రభుత్వ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీషు మీడియం 5, 6, 7, 8 మరియు 9 వ తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు. 20-07-2025వ తేదీన పెద్దపంజాణి శంకర్రాయల పేటలోని బి.సి. గురుకుల పాఠశాలలో ఉదయం 10.30గం.ల నుండి 12.30 గం.ల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించ బడుతుందని, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, ప్రస్తుతం చదువుచున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్ తో ఈనెల 12నుండి 18 తేదీల మధ్య పాఠశాలలో దరఖాస్తు ఫారాలను పొందవచ్చున్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఈనెల 18వ తేదీ లోగా పాఠశాలలో అందించి హాల్ టికెట్ పొందవచ్చున్నారు. మరిన్ని వివరాలకు పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేటలో గల మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా 9515764818 నెంబరును సంప్రదించవచ్చని కూడా తెలిపారు.



## నేడు ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక

**కుప్పం,మేజర్ న్యూస్:** నేడు కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ' ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మాత్ , కడ వారి ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎంపీడీవో సమావేశము గది నందు నిర్వహించబడును. ప్రజలు, అర్జీదారులు వారి యొక్క సమస్యను విని, పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోనున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. కావునా నియోజవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పార్టీ నేతల కీలక సమావేశంలో కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో ఇకపై టిడిపిలో ఎటువంటి గ్రూప్ఇజంకు తావులేదని, అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిందేనని నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం శ్రీసిటీ ప్రాంతాల్లో సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన నేపద్యంలో అప్పయ్యపాలెంలో నియోజవర్గ టిడిపి ముఖ్య నేతలతో ఆయన సమావేశం జరిపారు.ఈ సందర్భంగా పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు.అయితే పార్టీ ప్రతిష్టకు నష్టం వాటిల్లేటట్టు పార్టీ శ్రేణులు వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీలో అందర్నీ కలుపుకొని పోవాల్సిన కర్తవ్యం తనపై ఉందన్నారు.కానీ పార్టీలో మొదటినుంచి అంకిత భావంతో పనిచేసే సీనియర్ నాయకులకు అన్నిట్లోనూ మొదట ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.రాష్ట్ర హైకమాండ్ సూచన మేరకు ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ జయప్రదం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులుపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. పార్టీ పరంగా ఎవరికి ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.పార్టీ శ్రేణుల మధ్య వస్తున్న చిన్నపాటి విభేదాలను పక్కన పెట్టాలన్నారు. నియోజకవర్గంలోని పార్టీ నేతలు,కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హేమలత,టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు పరమశివం,పివిపురం బాలరాజు,సుబ్రహ్మాణ్యం రాజు,మురళి( చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు, జడేరిబాబు,దయ,సురేంద్ర రెడ్డి, నాగలాపురం బాలాజీ రెడ్డి,నారాయణవనం గిరి పిచ్చాటూరు పద్మనాభరాజు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఏడీజే ఏపీపీగా చంద్రశేఖర్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కోర్టుల సముదాయ భవనంలో ఉన్న మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా మద్దిపట్లపల్లి చంద్రశేఖర్ నాయు డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్ర వారం జీవో జారీచేసింది. ఈయన గతంలో జీపీ (గవర్న మెంట్ ప్లీడర్)గా పనిచేశారు. ధనుంజయులు, హరి, శ్రీకాంత్, శీను, సాయి, మధు, అనిల్, ఆయనకు పలువురు న్యాయ వాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం ప్రభుత్వంలోనే మండలాభివృద్ధి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్):** తెలుగుదేశం ప్రభుత్వంలోని మండలం అన్ని విధాల అభివృద్ధి జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రాయాదవ్ అన్నారు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మంలో భాగంగా మన గంగాధర నెల్లూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ సూచనలతో కార్వేటినగరం మండలం కత్తెరపల్లె ఆలత్తూరు పంచాయతీ లలో మన ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియపరచి కరపత్రాలు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు రాజా, క్లస్టర్ ఇంచార్జ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నామలై, యూనిట్ ఇంచార్జ్ బీగాల రమేష్, హేమంత్ రెడ్డి, నరహరి రెడ్డి, చిరంజీవి, పరంధామా, గిరీష్ రెడ్డి, భీమయ్య, వేలాయుధం, తంగవేలు, రమేష్,ఏకాంబరం. ఏకాంబరం, మోహన్ నాయుడు, రుక్కుబాబు, భాస్కర్, భూపతి, కృష్ణమందడి, ఉమాపతి, దయానిధి, లక్ష్మీపతి, మండల డేటా ఎనాలసిస్ట్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.



## కోట శ్రీనివాసరావు మృతికి ప్రభుత్వ విప్ సంతాపం

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** విలక్షణ నటనతో తెలుగు సినిమా ప్రపంచాన్ని మంత్రముగ్ధం చేసిన ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు అకాల మరణవార్త తీవ్రంగా కలచివేసింది. తెలుగు చిత్రరంగంలో ఆయన చేసిన సేవలు, ఆయన పాత్రల విలక్షణత, ప్రేక్షకుల మనసులపై వేసిన ముద్ర మరువలేనిది. ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.యం. థామస్ తీవ్ర సంతాపం తెలియజేశారు. కోట శ్రీనివాసరావు ఒకే సమయంలో నవ్వించే నటుడు, ఆలోచింపజేసే కళాకారుడు. ఆయన మరణం సినీ ప్రపంచానికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు ప్రార్థిస్తున్నానన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే బొజ్జల ఆర్థిక సాహాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 20 వవార్డు ఎన్టీఆర్ నగర్ చెందిన మర్విపల్లి దేవరాజు శనివారం సాయంత్రం 6 గంటలకు అకస్మాత్తుగా బ్రైన్ స్ట్రోక్‌తో మరణించారు. ఇతను కూలి పనిచేసుకొని జీవనం సాగించేవారు. ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు. ఇతనికి సొంత ఇల్లు కూడా లేదు బాడుగ ఇంట్లో ఉండే వారు. ఇతని ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చరవాణి ద్వారా తెలిపిన వెంటనే పెద్ద మనస్సుతో స్పందించిన ఎమ్మెల్యే రూ.10వేలు ఆర్థిక సాహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ, 54 బూత్ ఇంచార్జి ఆకుల సునీత, 55వ బూత్ ఇంచార్జి మెదూరు శివకుమార్, మైనారిటీ నాయకులు మిర్జా మీ, సంపత్‌ల ద్వారా మృతుని కుటుంబానికి అందించి వారిని పరామర్శించి తెలుగు దేశం పార్టీ మీ కుటుంబానికి అండగా వుంటుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు.



## కోట శ్రీనివాసరావుకు బిజెపి నేతల నివాళులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రముఖ నటుడు కోటా శ్రీనివాస్ రావు అకాల మరణానికి చింతిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి తులసి నాథ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడివేలు, శ్రీధర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పి.ఎస్.మునిరత్నం నివాళులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని మిట్టపల్లిలో కంగుంది క్లస్టర్ ఇంచార్జ్ హైదర్ అలీ అమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి పార్థివ దేహానికి కుప్పం టిడిపి ఇంచార్జ్ , ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం నివాళులు అర్పించారు.వారి మరణం చాలా బాధాకరం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేసి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చలపతి, జీ.కే రాజు పాల్గొన్నారు.



## విలువలతో భవితకు పునాది

### నూతన స్కూల్ క్యాబినెట్‌కి ముఖ్య అతిథులు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుంచే పిల్లలు క్రమశిక్షణతో కూడుకున్న విలువలు నేర్చుకున్నప్పుడే వారి జీవితం ఉన్నతకి దోహదపడుతుందని ఆర్టీవో కుర్రపాటి మురళీమోహన్ తెలిపారు. పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు యశోద నగర్ లోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో నూతన స్కూల్ క్యాబినెట్‌ను ఏర్పాటు చేశారు. స్కూల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్, అలిపిరి సీఐ పిఎస్వి రామ్ కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్కూల్ నూతన క్యాబినెట్ కు అభినందనలు తెలిపి విద్యార్థులు బోనులో సింహంలా కాకుండా అడవిలో సింహంలా వ్యవహరిస్తూ మన వ్యక్తిత్వాన్ని మనమే పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆ దశగా విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విలువలను అలవర్చుకొని లక్ష్యసాధనకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. సిఐ రామ్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విషయాలను గుర్తు చేస్తూ



నిద్రపోతూ కలలు కనండి నిద్ర లేచి ఆ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని, అందుకు రాయిలా కూర్చోకుండా గడియారంలా పనిచేయాలని విద్యార్థులను కోరారు. పాఠశాల విద్యార్థులకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకే కాకుండా దేశానికి, సమాజానికి క్రమశిక్షణ, విశ్వసనీయత, నిబద్ధత కలిగిన పౌరులుగా తీర్చి దిద్దుకోవడానికి ఎంతో తోడ్పడుతుందని చైర్ పర్సన్ కే.రమాదేవి తెలిపారు. అనంతరం పాఠశాల అధినేత కె.రాజుగోపాల్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కేఆర్ శ్వేతా రెడ్డి నూతన స్కూల్ క్యాబినెట్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.పద్మశ్రీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని ఎం. కోటూరు గ్రామంలో ఉన్న హైస్కూల్ నందు ఉచిత వైద్య శిబిరమును తిరుపతి నగరానికి చెందిన శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో డాక్టర్ పురంధర్ రెడ్డి, ప్రదీప్ వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో 120 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకోగా 14 మందిని డాక్టర్ పురంధర్ రెడ్డి ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఇందులో కిడ్నీ మూత్రాసయ సమస్యలు, కీళ్ల నొప్పుల, దగ్గు, థైరాయిడ్, డెంగ్యూ మలేరియా జ్వరాలు, పోలియో సమస్యలు, చెవిలో సీము కారుట, వెన్ను ముఖ గాయాలు, మూత్రంలో రక్తం కారుట, మొదలగు సమస్యలను పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పలమనేరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు జగదీష్ నాయుడు, మూర్తి నాయుడు నీటి సంఘం రైతు అధ్యక్షుడు చంద్ర బాబును శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రమాదేవి మల్టీ స్పెషాలిటీ సూపర్ హాస్పిటల్ సిబ్బంది మరియు దాము, వెంకటాద్రి, వాసు, సుబ్రహ్మణ్యం, బాలాజీ, మునిరత్నం, గుణ, కార్తీక్, అరవింద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొయ్య గ్రామంలో తొలిఅడుగు కార్యక్రమం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు తొట్టంబేడు మండలం తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జి ఉన్నం సునీత.



ఆర్ భానుప్రకాష్ నాయుడులు తొలిఅడుగు కార్యక్రమం తొట్టంబేడు మండలం పొయ్యి గ్రామం, గాబచేను ఎస్టీ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాను, వివేకానంద నాయుడు, మద్దిపట్ల వెంకట రామానాయుడు, ఉన్నం ప్రసాద్, రావిళ్ళహరీష్, భాస్కర్‌నాయుడు, సురేందర్ నాయుడు, గోవర్ధన్ నాయుడు, మురళి, హరిలాల్, జానకిరామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జి మురళినాయుడు, అడ్వకేట్ కమల్, కనపర్తి శంకర్ నాయుడు, వాసునాయుడు, కొండల రామచంద్ర నాయుడు, చేమూరు మునిరత్నంనాయుడు, కల్లుపూడి సుబ్రహ్మ ణ్యం, ఈడూరు పెంచలయ్య, వెంకట కృష్ణయ్య, కొత్త కండ్రిగ రమణారెడ్డి, పెద్ద కనపర్తి చలపతి, ఎస్సీ సెల్ నాయకులు భాస్కర్. చియ్యవరం రామయ్య, గున్నయ్య, చెంచయ్య, సచివాలయం సిబ్బంది, బూత్ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త రాయుడు హత్య బాధాకరం : తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం బోక్కసం పాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు 21 సంవత్సరాలు యువకుడు హత్యకి గురికావడం శ్రీకాళహస్తి ప్రాంతంలో సంచలనమైనది. హత్యకు సంబంధించిన కారణాలు వాటి యొక్క పూర్వం ప్రస్తుతం ఏ విధంగా జరిగి ఉండేది వ్యవహారాలు అన్నీ కూడా చట్టం తన పనిగా చూసుకుంటుంది. చట్టం ద్వారా అన్ని విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శ్రీనివాసులు సోదరి అన్న చనిపోవడం చూసి రాజకీయాలు ఇంత దిగజారి పోతాయా రాబోయే యువత కూడా రాజకీయ రావాలంటే భయపడి స్థితికి వస్తుంది. రాజకీయం అంటేనే ఒక సేవా భావం కలిగి ఉండాలి. సేవతోనే రాజకీయం సాధించవచ్చు అనేది గతంలో రాజకీయ నాయకుల దగ్గర చూసి నేర్చుకుని మేము రాజకీయాలకు వచ్చాం. ప్రస్తుతం రాజకీయం చూస్తూ ఉంటే ఈ రాజకీయాలులో ఎందుకు ఉన్నామా అని బాధ కలుగుతుంది. అయినప్పటికీ కూడా రాయుడు యొక్క హత్య వెనుక ఎవరున్నారు, హత్య చేసింది ఎవరు వాటి అన్నింటి మీద సమగ్రమైన విచారణ కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కూడా ముందుకు రావాలన్నారు. జనసేన పార్టీ కీలకమైన కార్యకర్త ఈ విధంగా హత్యకు గురి కావడం వెనక పూర్తి స్థాయిలో దర్యాప్తు జర్పించాల్సిందిగా బాధ్యత పవన్ కళ్యాణ్ తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాం. వెంటనే సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబాన్ని కూడా ఆదుకోవాల్సిందిగా మీడియా ద్వారా పవన్ కళ్యాణ్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు దండి రాఘవయ్య, సాధన మున్నా రాయల్,జయశ్యామ్ రాయల్, సూర సురేష్ రాయల్, పెరుమాళ్ చౌదరి, బుగ్గ హరి రాయల్, మరియు మైనార్టీ నాయకులు పఠాన్ ఫరీద్, గోరా, ఫజల్, రామచంద్రా రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

# కుప్పంలో తొలి అడుగు.. అదుర్స్... ఉత్సాహంగా పార్టీ కేడర్

### అన్నిచోట్ల అనూహ్య స్పందన
### తొలి అడుగులో అడుగేసిన జనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను కుప్పంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం టీడీపీ ఇంచార్జి పి.ఎస్.మునిరత్నం ఆధ్వర్యంలో ఉత్సహంగా జరుగుతుంది. తెలుగుదేశం శ్రేణులు ఊరూ, వాడా ప్రతీ ఇంటికి వెళ్ళి ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవసరాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు.



**నేతలకు ప్రజల ఘన స్వాగతం...** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం పట్టణంలో ఎక్కడ ఏ గ్రామాలకు వచ్చిన టీడీపీ నేతలకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం టీడీపీ ఇంచార్జి పి.ఎస్.మునిరత్నం, డాక్టర్ సురేష్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ సహా మిగతా నేతలు కూడా తరలిరావడమే కాకుండా పేదల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.



చాలా సందర్భాల్లో తమకు పింఛను పెంచి ఇవ్వడం సంతోషంగా ఉందని, మందులు ఇతరత్రా ఖర్చులకు ఇప్పుడు పరాయి వాళ్లను చేయిచాచి అడగాల్సిన పనిలేదని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్కటిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి టీడీపీ ముఖ్య నాయకులు సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద వర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అందబోతు న్నాయని స్థానికులకు వివరించే ప్రయత్నం చేశారు. గతం కంటే భిన్నంగా తొలి అడుగు కార్యక్రమంలో ఊరూరా జనం తరలివచ్చారు. నేతలు తమ ఇళ్లకు వచ్చి ఆప్యాయంగా పలకరించడం సంతృప్తికరంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

**నియోజకవర్గంలో కదిలిన శ్రేణులు...** కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట పార్టీ శ్రేణులన్నీ ఉత్సాహంగా కదిలాయి. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం టీడీపీ ఇంచార్జి పి.ఎస్.మునిరత్నం వినూత్నంగా తొలి అడుగేశారు. తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ముఖ్యనేతలు, కార్యకర్తలు కూడా తరలివచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నేత అని పేద వర్గాలను ఆదుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యంగా పేర్కొంటూ ఏడాదిలో ప్రజలకు చేసిన మేలును ప్రజలకు వివరించారు. కుప్పం పరిధిలో ప్రజలను కలుసుకున్నప్పుడు.. ఏడాదిలో మార్పు చూపించారు. ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నాం. పింఛన్ దగ్గర నుంచి తల్లికి వందనం వరకు అంతా భేష్. బస్సులో కూడా ఉచిత ప్రయాణం అంటున్నారు.. ఇంతకంటే సంతోషం ఏమీ ఉంటుంది అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో నేతలు ఉబ్బితబ్బిబయ్యారు.



# వేడుకగా లయన్స్ క్లబ్ ప్రమాణస్వీకారం... అధ్యక్షుడిగా డా.తమీమ్

### లయన్స్ సేవలు అమోఘం: దశరథరెడ్డి, సీఐ సోమశేఖర్ రెడ్డి

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలతో సమాజసేవ చేస్తున్న అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సంస్థ 2025-26 సేవా సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఆదివారం ఉదయం స్థానిక పి.యం.ఆర్ కల్యాణమండపంలో జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్యాక్స్ పరస్పర మహిళా సంస్థ అధినేత డా.జి.దశరథ రెడ్డి,సీఐ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఇండక్షన్ అధికారికగా భానుమూర్తి రెడ్డి ,ఇష్టాలేషన్ అధికారిగా చంద్రా హెచ్ రెడ్డి,భాస్కర్,రాజారెడ్డి,







జి.ఈ.టీ మెంబర్ డా.యస్ సురేంద్రగౌడ, జడ్సీ ఆర్ ధీరజ్, కే.గంగాధర్, మురుగేష్, లక్ష్మణ్ చౌదరి, నూతన అధ్యక్షుడు డా.ఏకే తమీమ్ ఖాన్, కార్యదర్శి ఇంద్రేష్ యాదవ్, కోశాధికారి సయ్యద్ సాదత్, వైస్ ప్రెసిడెంట్ -1తుకారామ్ ,వైస్ ప్రెసిడెంట్-2 డా.ఎస్ఆర్ దామోదర్ రెడ్డి, డా.పి.నాగభూషణం, నాగ రాజేంద్రలతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు,సర్వీస్ కమిటి ఛైర్మన్ సుబ్బారెడ్డి,యన్. ఆర్ లోకేష్,మెంబర్షిప్ కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి,మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రమేష్ బాబు,నూతన లయన్ సభ్యులు పాల్గొన్నారు. జడ్సీ ధీరజ్ ఆధ్వర్యంలోని పాలకవర్గం గత సంవత్సరం చేసిన సేవా కార్యక్రమాలు, జమాఖర్చుల నివేదికలు వివరంగా సభ్యులకు సమర్పించారు. అనంతరం 317-ఈ డిస్ట్రిక్ట్ పెద్దల చేతులమీదుగా నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ముఖ్య అతిథులైన దశరథ రెడ్డి సభ్యులకు సమాజంలో సేవాభావం ప్రాముఖ్యతను వివరించారు. సీఐ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అమూల్యమని విద్యార్థులకు ఉపయోగపడే కౌన్సిలింగ్,క్రీడా కార్యక్రమాలను, చెడు అలవాట్లపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని సూచించారు. తమీమ్ చేతులమీదుగా పట్టణ శివార్లలో చిరు దుకాణదారులకు గొడుగులు, మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుమంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు పంపిణి చేశారు. తమీమ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష భాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, నెలలో మూడు సేవా కార్యక్రమాలతో పాటు విద్యా, వైద్య, క్రీడా, చెట్లు నాటే కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు.




# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని మంజునాథ కళ్యాణమండపం ఆర్ ఆర్ కళ్యాణ కళ్యాణ మండపాలలో ఏర్పాటుచేసిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలను మోసం చేయడమే ఆయన నైజం అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తుంటే కూటమి ప్రభుత్వం 59 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నది అన్నారు సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఏ పథకం కూడా పూర్తిగా అమలు కాలేదని తల్లికి వందనం ద్వారా మూడు వేల కోట్ల మాత్రమే విద్యార్థుల తల్లుల ఖాతాలో వేశారని ఇంకను వేయవలసిన తల్లికి వందనం ఎప్పుడు వేస్తారని అన్నారు మహిళలకుఉచిత బస్సు పథకం జిల్లాలకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఉచితంగా తిరిగే విధంగా అటు శ్రీకాకుళం నుండి ఇటుకుప్పం వరకు ఉచితంగా తిరిగే విధంగా అమలు చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అన్ని పథకాలను అమలు చేశారని మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు నాయకులు మండల పరిధిలోని ఎంపీటీసీలు జడ్పిటీసీలు సర్పంచులు ప్రతి ఇంటికి తిరిగి బాబు షూరిటీమోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లితెలియజేయాలన్నారు. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇది కూటమి ప్రభుత్వం కాదు ప్రజలకుగుటమి ప్రభుత్వం అన్నారు. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎటువంటిఇబ్బంది వచ్చిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున రెడ్డి మన పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళలా మనకు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీ రెడ్డప్ప అనీషా రెడ్డి శ్రీనాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష, నాగభూషణం ఎంపీపీ భాస్కర్ రెడ్డి పోకల అశోక్ కుమార్ ఆవుల అమర గోవిందం శ్రీనివాసులు చెంగారెడ్డి కోటగడ్డ అమర్నాథ్ రెడ్డి షమీం షరీఫ్ నటరాజ లీలావతి మహబూబ్ బాషా, ఎంపీటీసీలు సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లె ప్రజల అమాయకత్వమే ఆర్ఎంపీలకు ఆసరా

మొదటిపేజీ తరువాయి

అర్హులు కాదు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. తెలిసీ తెలియని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో వైద్యం చేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీలు ఆడుకుంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. వీరిపై చర్యలు తీసుకోవడంలో వైద్యారోగ్యశాఖ అధికారులు విఫలమయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స చేయడానికి మాత్రమే అర్హులని, అంతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సిన వైద్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేయరాదనే కఠినమైన నిబంధనలు ఉన్నా రోగులకు సెలైన్ ఎక్కిండం లాంటి పనులు చేయడం మండలంలో సర్వసాధారణం అయిపో యింది. కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే అందించవలసిన ఆర్.ఎం.పి డాక్టర్లు స్వతహాగా మందుల దుకాణాలు కలిగి వారు చేసిందే వైద్యం...వారు ఇచ్చిందే ఇంజక్షన్ లాగా వ్యవహ రిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు దగ్గు, జ్వరం వస్తే ఇంజెక్షన్ వేసి, రెండు రోజులకు మాత్రలు ఇచ్చి, సెలెన్‌బాటిల్ ఎక్కించి రోగుల నుండి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.తెలిసీ తెలియని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్న ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకోవడంలో వైద్యారోగ్యశాఖ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు కూడా ఉన్నాయి. గతంలో తప్పని పరిస్థితుల్లో వైద్యారోగ్య శాఖ అధికారులు ఎప్పుడో ఒకసారి తనిఖీలు చేసి ఆర్ఎంపీల క్లినిక్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీచేసి సీజ్ చేసినా కొద్ది రోజుల్లోనే రోజుల్లోనే అవి మళ్లీ కొనసాగడంపై పై కూడా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. సీజ్ చేసిన క్లినిక్‌లను తెరవాలంటే సరైన అనుమతి పత్రాలు, ఇతర వాటిని సమర్పించాల్సి ఉండగా ఇవేవీ లేకుండానే మళ్లీ యథేచ్ఛగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఆర్ఎంపీలు అల్లోపతి వైద్యం చేయరాదు, కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలి. ఏ రోగమైనా ఇంజక్షన్లు ఇవ్వరాదు. ఇదిలావుండగా ఆర్ఎంపీలు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు అని బోర్డులు ఏర్పాటు చేసుకుని మిడిమిడి జ్ఞానంతో మందులు రాస్తూ, ఇంజెక్షన్ చేస్తూ, సెలైన్లు పెడుతూ రోగుల నుంచి అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. క్లినిక్‌ల్లోనే రోగులకు సెలైన్లు పెడుతూ హైడోస్ ఇంజెక్షన్లు, మందులు ఇచ్చి రోగం త్వరగా నయమయ్యేలా చేస్తుండడంతో పేదలు ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే ఆర్ఎంపీల వద్దకే వైద్యం కోసం వెళ్తుండడం గమనార్హం. కొందరు ఇష్టానుసారంగా యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు కూడా తెలుస్తోంది. తాము రాసే ప్రిస్క్రిప్షన్ బయటికి పోతే ఇబ్బంది వస్తుందని తమ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పక్కనే గల మెడికల్ షాపులలోనే మందులు కొనుగోలు చేయాలని రోగులకు సూచిస్తున్నారని కొంతమంది రోగులు వాపోతున్నారు. ఓ వైపు వైద్యం, మరోవైపు మెడికల్‌షాపుల ద్వారా ఆర్ఎంపీలు గ్రామీణ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆర్ఎంపీల అశాస్త్రీయ వైద్యంపై కఠినచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### మండల వైద్యాధికారి వివరణ

ఈ విషయమై పెద్దపంజాణి మండల వైద్యాధికారి డాక్టర్ మురళిని సూర్య ప్రతినిధి వివరణ కోరగా పెద్దపంజాణి మండలంలో ఆర్ఎంపీల వైద్య విధానం గురించి ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని ఎవరైనా ఆర్ఎంపీ వైద్యులు నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యం అందిస్తే అటువంటి వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాబు మార్క్.. కూరపాటి శంకర్ రెడ్డి ఆగమనం

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ




అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్‌నాథ్ లింగుట్ల సేవలు ఎనలేనివి

**పేదరిక నిర్మూలన దిశగా పి ఫోర్ ఫౌండేషన్ అనే విన్నూత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టారు**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ అధినేత రమేష్ మానవతవాది**

**తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ దశమ (10వ) వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, వారి సేవా కార్యక్రమాలు ఎనలేనివి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ దశమ (10వ) వార్షికోత్సవ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్‌నాథ్ లింగుట్ల, తిరుపతి ఎమ్మెల్యే ఆంణి శ్రీనివాసులు, టీటీడీ మెంబర్ భానుప్రకాష్‌తో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో ఎన్నో ఎన్జీవోస్ ఉన్నాయని ప్రభుత్వంతో పాటు వాళ్లు చేయికలిపి వాళ్ళ మేరకు వాళ్ళు వివిధ రంగాల్లో సహాయం చేయడం అనేది చాలా గొప్ప విషయం చెప్పాలన్నారు. ఎందుకంటే చాలా ఎన్జీవోస్ ఎలాంటి స్వలాభంఆశించకుండా స్వచ్ఛందంగా వాళ్ళు ముందుకు వచ్చి సేవా దృక్పథం తో సహాయం సహకారాలు చేస్తా ఉంటారన్నారు. కార్యాలయపు పని విషయంలోనే కాకుండా ఈరోజు వాళ్ళని ప్రత్యేకంగా



కలవడం నిజంగా చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. డాక్టర్ రమేష్‌నాథ్ లండన్‌లో లగ్జరీ లైఫ్ ఉండిన అవన్నీ వదిలేసి తన మాతృభూమికి మరి ముఖ్యంగా తిరుపతి జిల్లాకి ప్రజలకి తన వంతు సహాయం చేయాలని తిరిగి రావడం అనేది నిజంగా జిల్లా వాసుల అదృష్టం అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు వాళ్ళ రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా ఆయన ఆధ్వర్యంలో చేయడం అనేది నిజంగా చాలా గొప్ప విశేషం అని తెలిపారు. ఈరోజు ఈ అసోసియేషన్‌కి ఇంతమంది పెద్దలు ఎమ్మెల్యే , డిప్యూటీ మేయర్ ఆర్ సి ముని కృష్ణ, మరి ముఖ్యంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, రాస్ నుంచి వెంకటరత్న, మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి తదితరులు ప్రముఖులు ఇక్కడకు రావడం గొప్ప విశేషం అన్నారు. వారి ఆధర్వంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు కాబట్టి ఆయన మంచితనానికి మనం అందరం కూడా తోడ్పాటును అందిస్తూ ప్రభుత్వ నుంచి జిల్లా యంత్రాంగం నుంచి వారు అడిగినవి చేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా పిబి4 అనే మంచి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు అని అన్నారు. పిబి4 ఫౌండేషన్ ఉండేదని ఇప్పుడు స్మార్ట్ ఆంధ్రలో భాగంగా పబ్లిక్, ప్రైవేట్, పార్టర్నేషిప్ అంటే ప్రజలను కూడా ఇందులో భాగస్వామ్యం చేయడం కోసం పిఫోర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. చిన్న స్థాయి నుంచి పై స్థాయికి ఎదిగిన చాలా మంది ఉన్నారని, నేను కూడా బాగా చదువుకొని ఈరోజు ఈ స్థాయిలోకి పైకి రావడం జరిగిందన్నారు. టాప్ 10%వాళ్ళు ఏదైతే అత్యంత బడుగు బలహీనవర్గాలు బాటమ్ 20%నిజమైన పేదరికంలో ఉన్నటువంటి బాటమ్ 20%లో ఉన్నవాళ్ళకి చేయూత నివ్వటం, దత్తత తీసుకోవడం, వాళ్ళ తోచిన సహాయం చేయటానికి సాయం చేయటం టాప్ 10% వాళ్ళు బాటమ్ 20% వాళ్ళకి సహాయం చేసే విన్నూతమైన వంటి కార్యక్రమాన్నికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. గత వారం క్రితం కిందట కూడా అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేతో ప్రజాప్రతినిధులతో అదేవిధంగా ఎంపీలతో మంత్రులతో జిల్లా యంత్రం గా మొత్తం కూడా సమావేశాలు నిర్వహించి పి ఫోర్ యొక్క ముఖ్య ఉద్దేశం చెప్పడం జరిగిందన్నారు. ఆ కార్యక్రమంలో కూడా ఎంతో మంది ఎన్జీవోలు సహాయ సహకారాలు అవసరమని ఈ వేదిక ద్వారా అందరిని కూడా విన్నవించుకుంటున్నానన్నారు. మనమందరం గ్రామ, హాబిటేషన్ వారీగా బాటమ్ 20% అనేది కాస్ట్, కమ్యూనిటీ వారీగా కూడా ఉంది ఇక్కడ ఉన్న వాళ్ళంద రికీ కూడా నేను రిక్వెస్ట్ చేస్తాను చాలా పెద్దవాళ్ళు స్టేజ్ మీద ఉన్నారు దయచేసి మీకు తోచినంత ఒక కుటుంబం గానీ, రెండు కుటుంబాలను, గ్రామంను దత్తత తీసుకోవచ్చని తెలిపారు. శ్రీనివాస ట్రస్ట్ వాళ్ళు టీవీఎస్ తరఫున సుమారుగా మన జిల్లాలో 60 గ్రామాలను పైగా తీసుకునేలా కార్యక్రమాన్ని చేస్తున్నారన్నారు. మన జిల్లాకు ఉన్న అదృష్టమేంటంటే 131 మెగా





ఇండస్ట్రీస్ ఉన్నాయి వాళ్లను కూడా రిక్వెస్ట్ చేయడం జరిగిందినీ వాళ్ళందరూ కూడా వాళ్ళ చుట్టుపక్కన ఉన్న గ్రామాలను ఎక్కడ ఎక్కడైతే ఉన్నారో వాళ్లు కూడా అక్కడ ఉన్నటు వంటి కొన్ని కమ్యూనిటీస్ నీ దత్తత తీసుకుంటున్నారు. నేను కూడా కలెక్టరేట్ పక్కన ఉన్న నక్కలకాలనీలోని ఐదు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. అందరు మార్గదర్శకులు కావాలని కోరుకుంటూ మరొకసారి డాక్టర్ రమేష్‌కి వాళ్ళ ఫౌండేషన్‌కి కూడా మరొకసారి కృతజ్ఞతలు అని అన్నారు. తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతూ రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవ కార్యక్రమం పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ రమేష్‌నాథ్ లింగుట్ల వారు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన తుఫాను వల్ల నష్టపోయిన శ్రీకాకుళం విశాఖపట్నంలో బాధితులకు తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ స్థాపకులు రమేష్ వారు మానవతవాద అని అన్నారు. ఈ గ్లోబల్ ఫౌండేషన్ ఇంకా చాలా అభివృద్ధిలోకి రావాలని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని, ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, పాల్గొన్నారు.

## థమ్స్ అప్ కంపెనీ ముందు ప్రైవేట్ వాహనాలు

### ఆ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బందులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం థమ్సప్ కంపెనీ భారీగా ఫోర్ వీలర్ వాహనాలు జామ్ అవడం జరిగింది. దీని ఫలితంగా వాహన దారులకు. ఆ ప్రాంత ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. శ్రీకాళహస్తి రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐకి ఆ ప్రాంత ప్రజలతో కలిసి విన్నవించిన



ఫలితం లేదు. థమ్సప్ కంపెనీని యాజమాన్యం నకు రూరల్ పోలీసులు వత్తాసు పలుకుతూ ఆ ప్రాంత ప్రజలని చిన్నచూపు చూస్తున్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకుని థమ్సప్ కంపెనీ వద్ద వాహనాలు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. ఆ ప్రాంత ప్రజలును కాపాడాలని కోరారు. థమ్సప్ కంపెనీ యాజమాన్యం వారి అబ్బ సొత్తు లాగా రహదారిని వాడుకుంటూ ఆ ప్రాంత ప్రజలకు వాహనదారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారు. వెంటనే ఆర్టీవో దామోదర నాయుడు. శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు. హైవే అథారిటీ అధికారులు తక్షణం స్పందించి థమ్సప్ కంపెనీ ముందు రహదారిపై వాహనాలు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని ఆ ప్రాంత ప్రజల వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజల కోరుతున్నారు.

## అంగన్వాడి ఇంచార్జ్ సూపర్వైజర్ వేదమనికి నివాళి

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని 49కొత్తపల్లి మిట్ట సర్పంచ్ డి.వి. డిల్లయ్య సతీమణి అంగన్వాడి ఇంచార్జ్ సూపర్వైజర్ వేదమని మొదటి వర్ధంతి సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కుతుహలమ్మ తనయుడు వైసిపి నేత హరికృష్ణ, ఆమె సమాధి వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ బాబు రిటైర్డ్ హెడ్మాస్టర్ దొరస్వామి, సర్పంచ్ మార్ కొండయ్య, వైసీపీ యువ నాయకులు పవన్ ప్రసాద్, విష్ణు ప్రసాద్, బిగ్ బాస్, మైఖేల్, ఉమాపతి, సీకే బాబు, వైసీపీ సీనియర్ నాయకులు పేట ధనుంజయల్ రెడ్డి, దేవరాజులరెడ్డి నివాళులర్పించారు.



## రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం ప్రారంభం

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గోవిందరెడ్డి కాంప్లెక్స్‌లో(పృద్వీమిత్ర రైతు ఉత్పత్తిదారులసంస్థ) రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ఆదివారం తహసిల్దార్ లోకనాథ పిల్లై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రకృతి వ్యవసాయం పైనే ఎక్కువ ఆధార పడవలసి వస్తుంది. క్రిమిసంహారక మందులను రైతులు ఎక్కువ మోతాదులో పంటలపై పిచికారి చేయడంతో ఆరోగ్యం పైన చెడు ప్రభావం చూపిస్తుంది. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. అందుకనే ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంలో గో ఆధారిత పంటలనే తీసుకుంటే ఆరోగ్యం బాగా ఉంటుందని తెలియజేశారు. ఈ కేంద్రాన్ని చూస్తే పాత రోజులు గుర్తుకొస్తాయని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కేంద్రంలో నవారా రక్తసాలి పోక్కూర్ కళాకార్ పుంగార్ మాపళ్ళై సాంబ, కాలాబట్టి, బహు రూపీ కకోడీ, మైసూర్ మల్లిగా సిద్ధసనాల రాజముడి చిట్టి ముత్యాలు ఇలా దేశీవలి వరి రకాల ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు అందుబాటులో ఉన్నట్లు పృద్వి మిత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిర్వాహకులు తెలిపారు.





## బైక్ దొంగ పట్టివేత

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు బస్టాండ్‌లో బైక్ దొంగను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించడం జరిగింది. గంగవరం మండలం కీలపట్లకు చెందిన మహమ్మద్ పల్సర్ బైకును దొంగలించుకుని పోతుంటే పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసుల దర్యాప్తులో అతడు దొంగ కాదా? అని తేలవలసి ఉన్నది. పోలీసులు అతన్ని విచారిస్తున్నారు.

## ఎంపీ బైరెడ్డి శబరికి ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం యూనివర్సిటీలోని శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఆమె మాట్లాడుతూ రాయలసీమకి తలమానికమైన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి అనేకమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ పోటీ పరీక్షలకు హాజరై మేధావులుగా ఎదుగుతున్న విశ్వవిద్యాలయం అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థులు, పరిశోధకులు విశ్వవిద్యాలయ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోత్తూరి శ్రీకాంత్, సీనియర్ పరిశోధకులు డాక్టర్ హరికృష్ణ యాదవ్, డాక్టర్ శేషాద్రి నాయుడు, కే రామ్మోహన్ టిఎన్ఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు వెంకటేష్ నాయుడు, యుగంధర్ వంశీ, దాము, పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాటానికి మేము సైతం అంటున్న యువత

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై పోరాటానికి మేము సైతం అంటూ యువత ముందుకు వస్తున్నారని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా ఆదివారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు జిల్లా అధ్యక్షున్ని గంగవరం మండలం కలగటూరు గ్రామానికి చెందిన యువ నాయకులు కవిశ్వర్ వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి సన్మానించారు. డి.వి.మునిరత్నం మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల సంస్థ నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ఆకర్షితులైన కవిశ్వర్ బృందం తమ సంస్థలోకి యువతను చేర్పించి ప్రజా సమస్యలపై కష్టపడి పని చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. అందుకే ఆదివారం కవిశ్వర్ బృందం మహిళా నాయకురాలు రత్నమ్మ చొరవతో సంస్థలోకి చేరారన్నారు. అనంతరం యువ నాయకులు కవిశ్వర్ మాట్లాడుతూ చాలా రోజుల నుండి మానవ హక్కుల సంస్థ ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటం సోషల్ మీడియాలో నిత్యం చూస్తూనే ఉన్నామని ఎప్పుడైనా ప్రజల కోసం నీతి నిజాయితీ, అవినీతి లేని నిస్వార్థం, నిబద్ధత కలిగిన అలాంటి టీం, నాయకత్వంలో నడిచి ప్రజలకు ఉపయోగపడదామని నిర్ణయించుకున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక మీదట తాము కూడా మానవ హక్కుల సంస్థ నిబంధనల మేరకు స్వార్థం లేని సేవలు ప్రజలకు అందిస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల్లో ఉన్న యువతను ఐక్యత, సంఘటితంగా సమస్యలపై పోరాటానికి సిద్ధం చేసి, హక్కులను కాపాడడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో జయశంకర్, కోదండ, నాగరాజు, జనార్ధన్, మహేంద్ర, ఆనంద్, నారాయణ శెట్టి పాల్గొన్నారు.





## రాష్ట్రాభివృద్ధి సంక్షేమం ఓర్వలేకనే నిందలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు ఒక ప్రతిపక్ష పార్టీ అసెంబ్లీకి వెళ్లకుండా చంద్రబాబు నాయుడు ఏదో మోసం చేశాడని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం చేపడుతోందని కూటమిప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్నదని విధ్వంసం నుండి మన ఆంధ్రప్రదేశ్‌కు విముక్తి కలిగించి అమరావతి రాజధాని నుండి పోలవరం వరకు కూడా గత ప్రభుత్వం విధ్వంసం చేసి ఉంటే వాటిని అన్నిటిని కూడా సరిచేసి వాటిని గాడిలో పెట్టి అభివృద్ధినే కాకుండా సంక్షేమాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పెన్షన్లను గత ప్రభుత్వం రూ.3వేలు ఇస్తుంటే రూ.4వేలకు పెంచాడని నిరుద్యోగులకు డీఎస్సీ రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు విశాఖ ఉక్కు పరిశ్రమకు 15వేల కోట్ల రూపాయలు ఉచిత గ్యాస్ సిలిండర్లు మనమిత్ర యాప్లు తల్లికి వందనం ఇలా ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంలో దూసుకుపోతున్నది కూటం ప్రభుత్వం ఇటువంటి ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని తెలిపారు ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు నూరుల్లా జగదీష్ ఫర్వేజ్ నూర్ షా అఫ్రోజ్ నూర్ ముజ్జు సుహేల్ గంగాధర్ గోపి సిద్ధన్న ముబారక్ సిద్ధక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ నేతను కలిసిన బీజేపీ నూతన అధ్యక్షులు మాధవ్

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట గ్రామానికి చెందిన రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కె.కోటేశ్వరరావును హైదరాబాదులోని ఆయన స్వగృహంలో ఆదివారం రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పివియన్ మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కోటేశ్వరరావు పుష్పగుచ్ఛంతో మాధవ్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరిద్దరూ పలు విషయాలు చర్చించుకున్నారు. మాధవ తండ్రి దివంగత పివి చలపతిరావు తుదిశ్వాస వరకు జనసంఘ్ నుంచి బీజేపీ వరకు అత్యున్నత పదవులు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి కృషి చేశారని కోటేశ్వరరావు గుర్తు చేశారు. చలపతిరావు జీవితం ఆదర్శవంతమైనదని బిజెపి కార్యకర్తలు,నాయకులు దివంగత చలపతిరావును ఆదర్శంగా తీసుకోని పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మాధవ్ నాయకత్వంలో బిజెపి రాష్ట్ర నలుమూలలకు విస్తరించి ఒక బలమైన శక్తిగా ఎదగాలని కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.



## శ్రీకాళహస్తిలో విష సంస్కృతి రాజకీయాలు

### జనసేన నాయకులకు 14 రోజులు రిమాండ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విష సంస్కృతి రాజకీయాలు కొనసాగుతున్నాయి. ఒకరి పార్టీ వ్యవహారాలలో ఒకరు తలదూర్చుడం. తన అనుచరులను నియమించుకొని వారికి సంబంధించిన పర్సనల్ విషయాలను ఆడియో. వీడియో మెసేజ్‌లు తెప్పించుకొని శునకనందం పొందడం నిత్యం శ్రీకాళహస్తిలో జరుగుతున్నది. శ్రీకాళహస్తిలో విషపూరితమైన రాజకీయాలు కొనసాగుతున్నాయి. రాయుడు హత్యకేసులో నిలుతులకు 14రోజులు రిమాండ్. శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు డ్రైవర్ శ్రీనివాస్‌రాయుడును హత్య చేసిన జనసేన పార్టీ శ్రీకాళహస్తి ఇంచార్జితో సహా ఐదుమందిని రిమాండ్‌కు తరలించారు. రాయుడు హత్య కేసులో నిందితులను విచారిస్తున్నారు. ఎవరెవరు పాల్గొన్నారనేదానిపై వివరాలు సేకరిస్తున్నారు. తమిళనాడు స్టాన్లీ హాస్పిటల్ మార్చురీ వద్ద వినుత డ్రైవర్ శ్రీనివాస్‌నాయుడు డెడ్ బాడీ కుటుంబ సభ్యులకు అందజేశారు. రాయుడు కుటుంబ సభ్యులుకన్నీరుమున్నీరవుతున్నారు. రాయుడు స్వగ్రామం బొక్క సంపాళ్యంలో డ్రైవర్ రాముడు అంతక్రియలు పూర్తి కావడం జరిగింది. గ్రామంలో అవ్వ చెల్లి రోదనలు ఆ ప్రాంతాన్ని కలిసి వేశాయి. రాయుడు హత్య కేసులో ఐదుగురు నిందితులకు జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితులును చెన్నై పూజాల్ సెంట్రల్ జైలుకు తమిళనాడు పోలీసులు తరలించారు.





## వేళాపాళా లేని విద్యుత్ కోతలతో అవస్థలు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆర్‌కెవిబి పేట గ్రామాల్లో రెండు గంటల నుంచి మూడు గంటల పాటు కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారం రోజులుగా విద్యుత్ కోతల ఇదే పరిస్థితి.

## ప్రేక్షకులను కంటతడి పెట్టించిన కర్ణ జననం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చుట్టుగుంట రామాపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కర్ణ జననం కంటతడి పెట్టించింది. భాగవతారాణి అనసూయ కర్ణ జననం హరికథ ప్రేక్షకులకు వివరించారు కుంతీదేవి వివాహం కాకముందు సూర్య భగవానుని నమస్కరించుకుని గర్భం దాల్చిన అనంతరం కర్ణుని జన్మించడం అనంతరం కర్ణున్ని గంగాజలంలో విడిచిపెట్టడం వంటి ఘట్టాలను ప్రేచుకున్న కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కోట శ్రీనివాసరావు మరణం తెలుగు సినీ రంగానికి తీరని లోటు

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సినీ నటుడు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించి.. తన విలక్షణ నటనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారన్నారు. రాజకీయాల్లోనూ ఎమ్మెల్యేగా, మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్నారని గుర్తు చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## చారాలలో ట్రాన్స్ఫార్మర్ చోరీ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలలో ట్రాన్స్ఫార్మర్ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. చారాల సచివాలయం వెనుక భాగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ను గుర్తు తెలియని వ్యక్తులు కిందకు దింపి అందులోని ముఖ్యమైన కాపరువైపును దొంగలించుకుని వెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## పీఎం రోజ్ ఘర్ మేళాలో దీపక్ రాజా ఎంపిక

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ రొంపిచెర్ల మండలం నగిరికాడపల్లికి చెందిన వల్లిపాగు దీపక్ రాజా ప్రధానమంత్రి రోజ్ గర్ మేళాలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ లో శనివారం సదరన్ రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన రోజ్ మేళాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా దీపక్ రాజా నియామక పత్రాన్ని అందుకున్నారు. నగిరి కాడపల్లికి చెందిన సుమతి, కోహినూర్ రాజా కుమారుడైన వల్లిపాగు దీపక రాజా బీటెక్ పూర్తి చేశారు. 2023లో నిర్వహించిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి ఆ విభాగంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 51 వేల ఉద్యోగాల నియామకాలను కేంద్ర ప్రభుత్వం రోజు గర్ మేళ పేరుతో చేపట్టింది. దీపక్ రాజా జియో లాజికల్ మైనింగ్ విభాగంలో జేఈగా ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## సూపరీ పాలనలో తొలిఅడుగు బుచ్చినాయుడు కండ్రిగ

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** బుచ్చినాయుడుకండ్రిగ పంచాయతీ నీర్పకోట పంచాయతీలో తొలిఅడుగు సుపరిపాలన ఇంటింటికీ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుయం సుధాకర్‌నాయుడు నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు హేమలత ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కన్నయ్యనాయుడు వరదయ్యపాలెం, కెవిబిపురం, నారాయణ వనం, గిరి పిచ్చటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి, రామాంజనేయులు నాయుడు , తిరుమల రెడ్డి తిరుపతి పార్లమెంటు తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు మండల తెలుగు దేశం పార్టీ నాయకుడు రవినాయుడు, మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఏడు మండలాలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగులో అడుగేసిన జనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని కంగుందిలో 145 బూత్‌లో కుప్పం టీడీపీ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము ఉత్సాహంగా నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కర పత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాని శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ దివాకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉన్న 24 గ్రామ పంచాయతీలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తిరుపతి జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి అన్నారు.



మండలంలోని తల్వాయిపాడు గ్రామంలో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గసమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంచార్జ్ కిషన్ రెడ్డి మండల కమిటీ ని ఫైనలైజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, పార్టీ బలోపేతం దిశగా సభ్యత్వాలను ముమ్మరం చేయాలన్నారు. బీజేపీ మోదీ నాయకత్వంలో సాధించిన విజయాలను, ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు, సతీష్, పృధ్వి రాజు,ఎద్దల రామకృష్ణారెడ్డి, నరసయ్య,కొమ్మ తొట్టి కైలాష్, భరత్ కుమార్,రమణయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** నూతనంగా విధుల్లో చేరిన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుర్రా శ్రీకాంత్ ను ఆదివారం ఓజిలి పోలీస్ స్టేషన్లో బిజెపి మండల అధ్యక్షులు పవన్ కుమార్, మాజీ మండల కన్వీనర్ వరప్రసాద్ ఎస్సై కుర్రా శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ అందరం కలిసిమెలిసి పనిచేద్దామని సూచించగా పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు న్యాయం చేసే విధంగా సహకరించాలని వారు కోరారు.



## బంగారమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో ఆదివారం ఉదయం అమ్మవారికి పాలు పెరుగు తేనె హరిద్రవం చందనంతో కూడిన అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక లక్ష 36వేల 65 పైసలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, సోమశేఖర్, తులసి భరత్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ జనసేన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు, ముఖ్యనేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దేవర మనోహర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించడానికి, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడానికి మనందరం కలిసికట్టుగా ముందు వెళ్లవలసిన అవసరం ఉందని జనసైనికులకు హితబోధ చేశారు. చురుకైన జనసైనికుల నియామకం. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను వేగవంతంచేయడమే లక్ష్యంగా, ప్రతి గ్రామానికి ముగ్గురు చురుకైన, నిబద్ధత గల జనసైనికులను ఎంపిక చేసి కేంద్ర కార్యాలయం తరపున నియమించడం జరిగింది. గ్రామంలోని సమస్యలు, ప్రజల అభిప్రాయాలు పార్టీకి చేరవేసే బాటలో వీరు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి.. జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలంగాతీర్చిదిద్దడం మన ముందున్నబాధ్యతని అన్నారు. ప్రతి బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, కార్యకర్తలకు శిక్షణా శిబిరాలు, సామాజిక సేవాకార్యక్రమాలు, యువతలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ విధి విధానాలు గ్రామ ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలని తెలిపారు. లోకల్ బాడీ ఎలక్షన్లపై అవగాహన..స్థానిక సంస్థల ఎన్నికలు మన పార్టీకి ఒక పరీక్షాసమయం. ప్రతి వార్డు, మండల స్థాయిలో ఎన్నికల సంసిద్ధతపై అవగాహన కల్పించాలి. ఈ ఎన్నికలు ప్రజలకు ప్రత్యక్షంగా సేవచేసే అవకాశాన్ని ఇస్తాయి. అందువల్ల అభ్యర్థులు ప్రజల మద్దతును పొందేందుకు శక్తివంచన లేకుండా పని చేయాలి. ఓటింగ్ శాతం పెంచేందుకు డోర్ టు డోర్ క్యాంపెయిన్లు, యువతలో చైతన్యం, సోషల్ మీడియా వినియోగం పెంచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 7 మండలాల అధ్యక్షులు, ఇంచార్జ్‌లు, నియోజక వర్గ ముఖ్యనాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా తిరుమల

# జీయంగార్ల చాతుర్మాస దీక్ష

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం ఉదయం పెద్దజీయంగారి చాతుర్మాస దీక్ష సంకల్పం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శ్రీ వైష్ణవ సంప్రదాయకర్త శ్రీ రామానుజాచార్యుల పారంపర్యంలో చాతుర్మాస దీక్ష విశేషమైంది. ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి రోజున మేల్కొంటారని ప్రాశస్త్యం. కావున ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాస్యం అంటారు. చాతుర్మాస వ్రతం ప్రాచీనకాలం నుండి ఆచరణలో ఉన్నట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ముందుగా పెద్దజీయర్ స్వామి మఠంలో కలశ స్థాపన, కలశ పూజ, విష్వక్సేనారాధన, మేదినిపూజ, మృత్సంగ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత సేకరించిన పుట్ట మన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అనంతరం పెద్దజీయంగారు తిరుమల బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కనగల జీయ్యంగారి మఠం వద్ద నుండి చిన్నజీయంగారు మరియు ఇతర శిష్యబృందంతో బయల్దేరారు. తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ స్వామి పుష్కరిణి, వరాహస్వామివారి బాలాలయాన్ని సందర్శించారు. అక్కడినుంచి మంగళవాయిద్యాలతో శ్రీవారి ఆలయానికి విచ్చేశారు.శ్రీవారి ఆలయ మహద్వారం చెంత టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులతో కలిసి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జీయంగార్లు శ్రీవారిని దర్శించుకున్న తరువాత పెద్దజీయంగారికి మేల్‌చాట్ వస్త్రాన్ని, చిన్నజీయంగారికి నూలుచాట్ వస్త్రాన్ని బహూకరించారు.అనంతరం పెద్దజీయర్ మఠంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి కలిసి ఈవో, అదనపు ఈవోలను శాలువతో సన్మానించారు.







# ముగిసిన 5వ రాష్ట్ర రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలోని గిరిజన భవన్ ఇండోర్ హాల్, బైరాగిపట్టె వద్ద జూలై 12, 13 తేదీలలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్ - 2025 పోటీలు విజయవంతంగా ముగిశాయి.ఈ పోటీల ముగింపు కార్యక్రమం వేడుకగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏ.పి. క్రీడా భారతీ అధ్యక్షులు ఒలింపియన్ ఎం.వి. మణిక్యలూ,విశ్వం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ బాల్-బాడ్మింటన్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకటరావు ఆంధ్రప్రదేశ్ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. వి. శివ కుమార్, రాష్ట్ర గ్రాప్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. సాయి సుమతి, ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఏ.జి.రత్న రాణి,ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఎన్. శ్యామల,ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మురళి కృష్ణ పాల్గొనట్లు ఆంధ్రా ప్రదేశ్ స్పోర్ట్స్ క్రీడా భారతీ జాయింట్ సెక్రటరీ సురేంద్ర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు, ట్రోఫీ లు అందజేయడంతోపాటు వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ పోటీలు యువతలో క్రీడాపై ఆసక్తిని పెంపొందించడంలో మైలురాయిగా నిలుస్తాయని ముఖ్యఅతిథులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రాప్లింగ్ అసోసియేషన్‌కు ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.

## వేడుకగా శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి

# కల్యాణోత్సవం




**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్** ఏపీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో ఆదివారం శ్రీగోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతూలూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాడ మాసం దినిష్టా నక్షత్రం రోజున విశ్వబ్రాహ్మణ సంఘం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆదివారం చేపట్టిన శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యానోత్సవంలో భాగంగా తొలిత విఘ్నేశ్వరపూజ, పతాకావిష్కరణ, హెూమం, విశ్వకర్మ మహాయోగం మహాపూర్ణాహుతి చేపట్టారు. అనంతరం శ్రీగోవిందమాంబ సమేత శ్రీవీర బ్రహ్మేంద్రస్వామివారి ఉత్సవమూర్తులను సర్వాంగసుందరంగా అలంకరించి వేదికపైకి వేంచేపు చేశారు. అనంతరం వీర బ్రహ్మేంద్రస్వామి వారసులలో ఏడవ తరానికి చెందిన వీరంభట్లయ్య, ఉమాగౌరి దంపతుల చేతుల మీదుగా కల్యాణోత్సవం చేపట్టారు. పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ, మంగళవాయిద్యాల మధ్య భక్తుల సమక్షంలో శ్రీగోవిందమాంబ. శ్రీవీర బ్రహ్మేంద్రస్వామివారి కల్యాణోత్సవం శాస్త్రోకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, సుగుణమ్మ, టిడిపి నేత బుల్లెట్టు రమణ, హాజరై స్వామివారి కల్యాణోత్సవం తిలకించారు. ఈ సందర్భంగా వారికి పండితుల ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం తిరుపతిలో నిర్వహించడం ప్రజల అదృష్టమని, స్వామి కల్యాణం తిలకించే భాగ్యం కలగడం సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ తలంబ్రాలు, ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం జాతీయ అధ్యక్షుడు పులిగల్ల రంగాచారి, జిల్లా నేత మార్గాచార్యులు ఉమాపతి ఆచారి, మధు ఆచారి, నారాయణ పీఠం ప్రతినిధి విజయకుమార్, గీతామందిరం ఆశ్రమ అధిపతి పుండరీక వరదానందస్వామి, గిరిబాబు ఆచారి, శివకుమార్, చంద్రాచారి, విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, విశ్వ బ్రాహ్మణ కుటుంబీకులు, ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# రాష్ట్ర స్థాయి పోటీలలో బృందావన్ విద్యార్థి ప్రతిభ



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, నరసారావు పేట లోని కోడెల శివప్రసాద్ స్టేడియం నందు 2025-2026 ఏపీ మోడరన్ పెంతాలన్ రేసర్ నిర్వహించిన ఆటల పోటీలలో చిత్తూరు నగరం లోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి డి. సాయి భార్గవ్ అండర్ 17 పరుగు పందెంలో బ్రౌన్జ్ మెడల్ సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి ఓ ప్రకటనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు సాయి భార్గవ్ ను అభినందించారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యం

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట,మేజర్ న్యూస్** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమని ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంతో పాటు, వ్యవస్థలన్నీ సర్వనాశనమయ్యాయని మాజీ ఎమ్మెల్యే కివేట సంజీవయ్య విమర్శించారు.నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో ఆదివారం కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తు బాబు ఘూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా తీసుకున్నామన్నారు. త్వరలో ప్రతి వార్డులో "గడప గడపకు బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలెదుట చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను తెలియజేసే విధంగా ప్రణాళిక రూపొందించ బడుతుందనన్నారు. కూటమి పాలనలో అంతా చీకటిమయమన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని తెలిపారు. మండల స్థాయిలో నాయకులు గ్రామాల్లో పర్యటించి సీఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రెడ్ బుక్ కు భయపడేది లేదు అని రెడ్ బుక్ లను ఎన్నో చూసి రాజకీయాల్లో కొనసాగుతున్నామని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమన్నారు. కూటమి వైఫల్యాలను



ఇంటింటా ఎండగడుదామని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, మోసం చేసిన పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి పాలన 'సూపర్' ఫ్లాప్ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త పింఛన్ల మంజూరు తదితర హామీలను కూటమి ప్రభుత్వం అటకెక్కించింది అన్నారు.వైయస్ఆర్‌సీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యథాతథంగా కొనసాగిస్తూ అదనంగా 'సూపర్ సిక్స్' హామీలు ఇచ్చి ప్రజలను టీడీపీ అధినేత చంద్రబాబు మోసం చేశారన్నారు. అబద్ధాల వాగ్దానాలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచారని, త్వరలోనే చంద్రబాబుకు బుద్ధిచెబుతారన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల గురించి ప్రజలు నిలదీస్తారనే భయంతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో అరాచక పాలనకు తెరతీసి ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా నష్ట పోయారో చెప్పే కార్యక్రమం ఇది అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. జగనన్న హయాంలో బటన్ నొక్కితే ప్రజలకు డబ్బులు వచ్చేవి ఇప్పుడు అవి లేవు.. జగన్ హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు.. చంద్ర బాబు మోసాలు ఒక్కొకటి బయటకు వస్తుంది.. ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని తెలియజేశారు. ప్రతి గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయాలని కిలివేటి సంజీవయ్య నాయకులకు సూచించారు.రాబోయే రోజులే కార్యకర్తలే నాయకులు.. వైసీపీ నాయకులు కార్యకర్తలు జనంలోకి వెళ్ళాలని సూచించారు. బాబు వెన్నుపోటు ని ప్రజలకు తెలపాలి.. ప్రతి గడప వద్దకు వెళ్లి జగన్ కి చంద్రబాబు మధ్య తేడాని ప్రజలకు వివరించాలని కోరారు.సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన సూపర్-సిక్స్ వాగ్దానాలను ఏడాది కాలంగా అమలులో ఉన్నప్పటికీ నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఎక్కడ చూసినా ఇసుక మాఫియా మద్యం మాఫియా రాజ్యమేలుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు.తమ్మారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, టౌన్, కలికి మాధవరెడ్డి,రూరల్ అధ్యక్షులు, ఓట్టూరు కిషోర్ కుమార్ యాదవ్, కటకం.జయరామయ్య , నాయకులు దార రవి, పాలేటి నాగార్జున, షబ్బీర్ , రత్నశ్రీ, జయరామయ్య, ప్రసన్నకుమార్ రెడ్డి నాగిరెడ్డి, కట్ట భవాని శంకర్ రెడ్డి,పి. చంద్రారెడ్డి, షేక్. జిలానీ బాషా,సిద్దయ్య, మల్లూరు ప్రకాష్, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** మండలంలోని గానుగచింత గ్రామపంచాయతీ కాకులారం పల్లెలో అభయాంజనేయ స్వామి, శ్రీ రేణుక యల్లమ్మ విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించారు. విజయవాడకు చెందిన పీఠాధిపతులు కమలానంద భారతీ స్వామి భగవద్గీత- కర్తవ్యదీక్ష సమాజ శక్తి అనే నినాదంతో ఆంధ్రరాష్ట్రంలో హిందూ యువ చైతన్యం, విలువలతో కుటుంబాలు, ధార్మిక నాయకత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరస్యతను ప్రేరేపించడానికి జులై 12 నుంచి వన శైవక్షేత్రమైన తలకోన నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం కాకులాకులారం పల్లెలో మంచూరి రుక్మిణమ్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ చేశారు.

## వైస్ ఎంపీపీ సరోజినీ భౌతిక కాయానికి నూకతోటి రాజేష్ నివాళి

**సత్యవేడు మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ పార్టీకి విశేష సేవలందించిన వైస్ ఎంపీపీ సరోజని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆమెకు చివరి శ్రద్ధాంజలి అర్పించేందుకు సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ హాజరై. ఆమె భౌతిక కాయానికి పూలమాల వేశారు. సరోజని ప్రజలకు నిజాయితీగా పనిచేసిన నేత. ఆమె మృతితో పార్టీకి తీరని లోటు ఏర్పడింది. ఆమె సేవలు మరువలేనివి. అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, బాలాజీ రెడ్డి కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆమె కుటుంబానికి ధైర్యం చెబుతూ పక్కన నిలిచిన నూకతోటి రాజేష్ ఉదాత్తత అందరిని ప్రభావితం చేసింది.



### టిడిపి మండల పార్టీ అధ్యక్షుల రేసులో

## యువనేత పైనేని మురళి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష రేసులో పైనేని మురళి ముందున్నట్లు గత నాలుగు నెలల పనితీరును బట్టి తెలుస్తుంది. ఈ క్రమంలో ఇప్పటికే అధిష్టానానికి పైనేని మురళి పేరు వెళ్లినట్లు పార్టీ వర్గాలు భావిస్తోంది . మండల అధ్యక్ష పదవికి పలువురు సీనియర్లు సిటిజన్ ముందుకు వస్తున్న తరుణంలో అధిష్టానం మాత్రం యువనేతకి పార్టీ పగ్గాలు ఇచ్చి... రానున్న ఎన్నికల్లో లోకేష్ బాబుకు చేయూతనిస్తే బాగుంటుందని సమాలోచనలు చేస్తుంది. సీనియర్ నేతలతో పాటు కార్యకర్తలు కూడా మచ్చలేని యువ నేతపైనే మొగ్గు చూపే అవకాశాలు ఉందని తెలుస్తోంది. గతంలో



నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షులుగా వ్యవహరించారు. పార్టీలో క్రియాశీలకంగా యువత కోసం పనిచేశారు. ఇలాంటి తరుణంలో పార్టీ అధ్యక్షుడిగా యువ నేత అయిన పైనేని మురళి కి అవకాశం ఇస్తే... పార్టీ ఏక తాటిపైకి రావడమే కాకుండా ... వర్గ పోరు తప్పుతోందని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు గుసగుసలు వినబడుతోంది.

## నేడు రొంపిచెర్లకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రాక.



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:-** నేడు రొంపిచెర్ల మండలానికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రానున్నారని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కరీముల్లా లు తెలిపారు. రొంపిచెర్ల మండలంలోని పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీలో ఉన్న వీఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే బాబు షురిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అభిమానులు, వైఎస్ఆర్సీపీ పార్టీ అభిమానులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీతోనే పట్టణాల అభివృద్ధి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట. సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ సూచనలతో క్లస్టర్ ఇంచార్జ్ పేట. బాలాజీ రెడ్డి. యూనిట్ ఇంచార్జ్ ఎం. సుబ్బయ్య. వార్డు అధ్యక్షులు సి. రాము ఆంధ్రప్రదేశ్ అగ్ని కుల క్షత్రియ స్టేట్ డైరెక్టర్ మిన్నల. రవి 96 వ బూత్ బిఎల్ఎ భాషా ఆధ్వర్యంలో 96 బూతు నందు తొలి అడుగు సుపరి పరిపాలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అధికారంలో ఒక సంవత్సరం జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎవరి ఎవరికి పింఛన్లు అందాయి ఎవరికి ఎవరికి పింఛన్ అందలేదు గ్యాస్ డబ్బులు పడుతున్నాయా లేవా పడకపోతే అవి ఎలా పడేటట్టు చేసుకోవాలి అనే అంశం పైన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం శంకరయ్య. కాణిపాకం లీలా కుమార్. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో సత్యవేడు కోఆర్డినేటర్ శంకర్‌రెడ్డి

**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కారిపాకం పంచాయతీ లో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన సత్యవేడు నియోజకవర్గం టీడీపీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ని (చిలమత్తూరు) టీడీపీ సీనియర్ నాయకులు %వీ%. కృష్ణ మూర్తి రెడ్డి (మాత్తేరిమిట్ట) టీడీపీ నాయకులు రామలింగారెడ్డి మరియు మండల టీడీపీ నాయకులు బత్తలవల్లం చెక్ పోస్ట్ వద్ద గౌరవప్రదముగా శాలువాతో సత్కారించి పూలమాలవేసి పుష్పగుచ్ఛం అందజేసి బానసంచ కలుస్తూ పూల వర్షలతో భారీ ర్యాలీగా స్వాగతం పలికారు.ఈ సందర్బంగా %వీ%. కృష్ణ మూర్తి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అదేశాలమేరకు సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో



భాగంగా సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఈ రోజు వరదయ్యపాలెం మండలం కారిపాకం పంచాయతీలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజా అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు అని తెలిపారు.గడిచిన సంవత్సర కాలంలోనే నిరుపేదలు మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిపాలన, అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ప్రతి గ్రామానికి వెళ్లి వివరిస్తు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అడుగడుగునా అభివృద్ధి కచ్చితంగా జరుగుతుందని తెలియజేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్. బి.యస్.రావు సేవలు చిరస్మరణీయం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** విద్యారంగానికి డాక్టర్. బి.యస్.రావు చేసిన సేవలు చిరస్మరణీయమని శ్రీ చైతన్య స్కూల్స్ చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఏజీఎం సురేష్ తెలిపారు. చిత్తూరు నగరం లోని స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సిబ్బంది ఆదివారం వ్యవస్థాపన చైర్మన్, డాక్టర్. బి.యస్.రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా చిత్తూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లోని పేదలకు, వృద్ధులకు పేషెంట్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య స్కూల్స్ చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ డాక్టర్. బి.యస్.రావు విద్యారంగానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడుతూ ఆయనలేని లోటు పూడ్చలేనిదని తెలిపారు . ఈ కార్యక్రమంలో చిత్తూరు రీజినల్ ఇంచార్జి, కె.చక్రధర్, ప్రిన్సిపాల్ లు సాగరిక , రేఖ, రేణుక చౌదరి, ప్రతిమ , కోఆర్డినేటర్. రవికుమార్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ మైనార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు సన్మానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయన సందర్భంగా జూమ్లేష ని శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్సీపి మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, గోరా ఫజల్, సాగర్ బి ,గోస్ బాయి, సాధోక్, షరిమిల్లా,యాకుబ్ ఖలీల్ శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్ మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్ ,జయశ్యామ్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, రామచంద్రారెడ్డి, జయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబు : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి రూరల్ మేజర న్యూస్:** ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బైసాని కళ్యాణ మండపంలో వైసిపి మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ మాత్రమే కాకుండా 143 హామీలు ఇచ్చారన్నారు. ప్రతి ఇంటికి ఇంత ఇస్తాం అంత ఇస్తాం అని టిడిపి ప్రచారం చేసిందన్నారు.వాటితో పాటుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు పెట్టి బాండ్లు ఇచ్చారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్ళాలన్నారు. ప్రతి ఇంటికి వీరి మోసాలు తెలియాలన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారన్నారు. కరోనా సమయంలో ఎక్కడా వైఎస్ జగన్ వెనకడుగు వేయలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు చెడ్డ పేరు తెచ్చుకుందన్నారు . మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది అని విమర్శించారు. గతంలో రామారావును వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు మద్యపాన నిషేధాన్ని ఎత్తేసారన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచమని రామారావు హామీ ఇస్తే ఆ మాటను తుంగలో తొక్కి 5 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. 2014 లో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు ఇచ్చిన హామీలు పక్కన పెడుతున్నారన్నారు . తల్లికి వందనం కు 13 వేల కోట్లు అవసరమైతే కేవలం 8 వేల కోట్లు మాత్రమే నిధులు కేటాయించారనీ అన్నారు. ఇక ఉచిత బస్సు అని చెప్పి అది స్థానికంగా మాత్రమే అని మెలికలు పెట్టారనీ అది ఇంకా అమలు కాలేదన్నారు. ఇవన్నీ వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలకు గ్రామ గ్రామానా వివరించాలని పిలుపునిచ్చారు. దేశం లో ఎక్కడ లేని విధంగా లక్ష ఎకరాల్లో రాజధాని నిర్మాణం అంటున్నానీ కేవలం దోచుకునే ధోరణి తో చంద్రబాబు పాలన సాగుతుందని ఆరోపించారు. రాష్ట్రం లో ఎక్కడా గ్రామాలు అభివృద్ధి చెందే పరిస్థితి లేదనీ, కనీసం సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదన్నారు. వైకాపాను గ్రామీణ ప్రాంతాల నుంచి బలోపేతం చేసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తీసుకెళ్లి ప్రభుత్వ పోకడలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ జెడ్పి ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి కృష్ణమూర్తి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీషా రెడ్డి, నాయకుడు శ్రీనాథ్ రెడ్డి, పోకల అశోక్ కుమార్, వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, అంజిబాబు, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు, వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మండల ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ ,సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు హరీష్ రాయల్, శ్రీరాం భరత్ వరుణ్, పవన్ రాయల్, యోగానంద,మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల ద్వారా ముందుకు పోవాలి

**- శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్**



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సర్వసభ్య సమావేశం బొమ్మన మధు సూదన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు సంక్షేమం కోసం, అదే విధంగా అసోసియేషన్ గతంలో మాదిరిగానే అనేక సేవా కార్యక్రమాలు రాష్ట్రం లో ఏర్పడిన తుఫాను బాధితులకు మందులు, సంక్షేమ నిధి అందజేశారని, శివరాత్రి సంద ర్భంగా భక్తులకు బిస్కెట్స్, నీళ్ల బాటిల్స్ అందజే శామని, అదేవిధంగా హాస్టల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసామని, ఆలయ పరిసరాలలో నివసిస్తున్న బిచ్చగాళ్లకు దుపట్ల పంపిణీ చేశామని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి కొండేటి గోపాల్ అసోసియేష న్ చేయవలసిన విధి విధానాలను కార్యక్రమా లను ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాము గుప్త మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ ప్రభు త్వం సూచించిన ముఖ్య నియమ నిబంధనలను తెలియజేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో రాష్ట్రంలో ఈగల్ టీం ను ఏర్పాటు చేశారని తెలియజేశారు. మందులు దుకాణ యజమానులు మత్తును కలిగించే మందులను డాక్టర్ రసీదు లేకుండా అమ్మ రాదని, సమాజాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి మీద ఉందని, అదే విధంగా ఎవరైనా మందుల దుకాణాలపై మత్తు మందులు కోసం దౌర్జన్యం చేస్తే పోలీస్ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. అసోసియేషన్ కోశాధికారి మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేస్తానని, అదే విధంగా గడిచిన సంవత్సరం యొక్క లెక్కల వివరాలను తెలియజేశారు. చివరగా శ్రీకాళహస్తి పట్టణంలో గత 45 సంవత్సరాలుగా అసోసియేషన్ సేవలు చేస్తున్న పెద్దలను సత్కరించడం జరిగింది.

## మామిడి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం అల్లూరు పంచాయతీ వద్ద ఉన్న ఏబిసి జ్యూస్ ఫ్యాక్టరీలో మామిడి రైతులకు కేజీకి ?8 కనీస మద్దతు ధర అమలు చేయాలని మామిడి రైతులు కోరుతున్నారు. కార్వేటినగరం మండలంలో ఉన్న మామిడి రైతులు, ప్రభుత్వంచే నిర్ణయించబడిన కనీస మద్దతు ధర (ఎంఎస్పి) పాటించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ప్రస్తుతం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ సీజన్లో మామిడి పండ్లకు కేజీకి ?8 ఎం.ఎస్.పి గా నిర్ణయించబడింది. అదేవిధంగా, ప్రతి కేజీపై ?4 సబ్సిడీ కూడా అందిస్తూ మొత్తం ?12 వరకు రైతులకి లభించేలా ప్రభుత్వం ఆదేశించింది. కానీ జిల్లా లోని కొన్ని ఫ్యాక్టరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుండి కేవలం ?5 కేజీకి మాత్రమే మామిడి కొనుగోలు చేస్తున్నాయి. ఇది కంటే ?7 తక్కువగా ఉండటంతో మేము భారీ నష్టాలను భరించాల్సి వస్తోంది. ఇప్పటికే పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, విపరీతమైన వాతావరణ పరిస్థితులు మాకు కష్టాలు కలిగించాయి. ఈ సమస్యకు పరిష్కారం కోసం మీ తక్షణ జోక్యం అవసరం: చిత్తూరు జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో కేజీకి 8 మరియు ?4 సబ్సిడీ కలిపి ?12 రేటు అమలు చేయాలని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి. ను పాటించని ఫ్యాక్టరీలు మరియు వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించాలి. నష్టపోయిన మామిడి రైతులకు తక్షణ ఉపశమనం అందించాలి. మీ తక్షణ చర్యల ద్వారా చిత్తూరు జిల్లా మామిడి రైతుల జీవనోపాధి కాపాడబడుతుంది.

## మా నాయకుడిని విమర్శించే స్థాయి మీకు లేదు

**షేక్ రఫీపై విమర్శలను ఖండించిన టీడీపీ నేతలు**



**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు షేక్ రఫీని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు చెంగయ్య, షరీఫ్, మహమ్మద్ పేర్కొన్నారు. నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీపై నిన్న వైసీపీ కౌన్సిలర్లు చేసిన విమర్శలను తెలుగుదేశం పార్టీ నాయకులు చెంగయ్య, షరీఫ్, మహమ్మద్ ఖండించారు. గత రెండు పర్యాయలు వైసీపీ గెలుపు కోసం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ .రఫీ తన సొంత నిధులు ఖర్చుచేశారని, ఎలాంటి లాభాక్షణ లేకుండా నిలిచిన ఏకైక వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. నీతి నిజాయితీగా మారి పేరు అయినటువంటి షేక్ రఫీని విమర్శించడం మీవిజ్ఞతకే వదిలేస్తున్నామని. వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ అడ్వైజర్ పసల చె%శీ%గయ్య, జిల్లా కార్యదర్శి మొండెం బాబు,సయ్యద్ షరీఫ్, మాజీ వార్డ్ మెంబర్ నక్కిన బోయిన నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటాద్రి, సయ్యద్ మహమ్మద్, శేషగిరి,గోవిందు, మోహన్ మైలాపురి, పాండు రవి నాయుడు,పెద్దగారి సుబ్బు,అశోక్, వెంకటేశ్వర్లు అలియాస్ బంటి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.





## భక్తులతో పోటెత్తిన ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,తమిళనాడు లనుండి భక్తులు అధికంగా వచ్చారు.భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాటు చేశారు. అనంతరం ఉచిత ప్రసాదాలు అందించే క్యూలైన్లను పరిశీలించి భక్తులకు ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో ఏకాంబరం అధికార సిబ్బంది అర్చకులు అధిక సంఖ్యలో వచ్చిన యాత్రికులకు సేవలు అందించారు.

## గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు



ఆదేశాలు మేరకు, శ్రీకాళ హస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచన లు మేరకు, తొట్టంబేడు మండలం పొయ్యి పంచా యతీ గాబచేను ఎస్టీ కాలనీ లో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొని, కూటమి ప్రభుత్వంలో చేసిన అభి వృద్ధి కార్యక్రమాలను వివరి స్తున్న మండల టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు, మాజీ ఆయకట్టు అధ్యక్షులు ఉన్నం గోవర్ధన్ నాయుడు, మాజీ ఎంపీటీసీ బత్తల విజయ్ కుమార్ నాయుడు, యువత నాయకుడు ధీరజ్ చౌదరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు,భాను, ఎస్సీ సెల్ నాయకులు గంధం శ్రీనివాసులు, ఎస్ టి సెల్ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాయుడు మృతిపై జ్యుడిషియల్ విచారణ జరపాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ నేతలు చేతిలో హత్యకు గురైన వినుత కోట కారు మాజీ డ్రైవరు సీహెచ్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాయుడు హత్యకు బలమైన రాజకీయ కారణాలు ఉండొచ్చని గురవయ్య అభిప్రాయపడ్డారు. 2019నుంచి తమవద్ద ఎంతో నమ్మకంగా ఉన్న రాయుడును జనసేన నేతలు ఎందుకు హత్య చేశారో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాయుడు హత్యకు వ్యక్తిగత కారణాలా.. లేక రాజకీయ కారణాలో విచారణ అధికారులు తేల్చాలన్నారు. ఈ హత్య వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని గురవయ్య డిమాండు చేశారు. అదేవిధంగా రాయుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రాజకీయ నేతల వద్ద పని చేసే పేదవారికి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జనమాల గురవయ్య కోరుకున్నారు.

## హాస్టల్‌ల్లో ఉన్న సమస్యలు పరిష్కరించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో ఉన్న సమస్యలను ఆదివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. హాస్టల్లో తనిఖీ చేసి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికీ సక్రమంగా భోజనం పెడుతున్నారా లేదని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి అభి హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఉన్నటువంటి ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. హాస్టల్ విద్యార్థులు వారి సమస్యలను తెలిపారు. హాస్టల్ కు ప్రహరీ గోడ లేక పోవడంతో హాస్టల్ లోపాలకి పందులు, కుక్కలు జంతువులు తిరుగుతున్నాయి



అని చెప్పి విద్యార్థులు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్నకార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

**తడ, మేజర్‌న్యూస్:** తడ మండలం మాంబట్టు సెజ్ లో ఉన్నటువంటి ఇన్ ఫీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సాక్స్) కంపెనీ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని వెంటనే జీతాలు చెల్లించాలని ఆదివారం సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల జీతాలు చెల్లించకపోవడంతో ఈ విషయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కి మరియు కార్మిక అధికారులకు రాజకీయ నాయకులకు ఇప్పటికే తెలియజేయడం జరిగిందని. అలాగే కార్మికుల నుండి ప్రతి నెల వసూలు చేసినటువంటి పిఎఫ్ కూడా కేంద్ర ప్రభుత్వానికి జమ చేయలేదని కార్మికులు వేతనాల కోసం ఎదురుచూస్తున్నా కంపెనీ సమాధానం చెప్పలేదని గూడూరు లేబర్ ఆఫీసర్ సురేష్ కి తెలియపరచగా ఆయన ఐదు రోజుల లోపల చెల్లిస్తామని చెప్పినట్టుగా తెలియజేశారన్నారు. లేనిపక్షంలో కంపెనీ యాజమాన్యంతో చర్చలు ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో కార్మికులందరూ కలిసి తమ డిమాండ్‌ని వెంటనే తీర్చాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు సాంబశివయ్య, లక్ష్మయ్య, సిపిఎం నాయకులు చంద్రశేఖర్ కార్మికులు పాల్గొన్నారు.



## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలో కత్తి వారి కండ్రిగ, బసవన్న గుంట గ్రామంలో ఆదివారం కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ వి.నాయుడు పాల్గొని, ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, వృధా పెన్షన్, గ్యాస్ సబ్సిడీ రుణాలు ప్రజలకు అందడంతో ప్రతిఇంట ఆనందంతో సంతోషంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి మురళి నాయుడు, టిడిపి యువ నాయకులు ఎస్సి వి దిలీప్, ఎస్సీ వి కిరణ్, సీనియర్ నాయకులు గురు దశరథన్, మోహన్ నాయుడు, గాలి బాలాజీ నాయుడు, హరి నాయుడు, అంజూరు రఘురాం, ఢిల్లీ ప్రతాప్, సుదర్శన్ నాయుడు, నారాయణ యాదవ్, చందు, తదితర నాయకులు ఎస్సీవి అభిమానులు పాల్గొన్నారు.



## సెజ్ గ్రామాలలో టీడీపీ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి సుడిగాలి పర్యటన

### జననాయకుడిగా ఎదుగుతున్న కూరపాటి శంకర్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలో జరిగిన అభివృద్ధి గురించి సుపరిపాలనాలో తొలి అడుగు కార్యక్రమాన్ని సత్యవేడు శ్రీసిటీ పారిశ్రామిక వాడ గ్రామాలలో విస్తృతంగా చేపట్టిన సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహంతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఏ స్థాయిలో చేపడుతున్నామో ప్రజలు కూడా అదే స్థాయిలో స్పందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి అభివృద్ధి అంటే ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడడమే ప్రతి కుటుంబంలోనూ ఆర్థిక ప్రగతి కచ్చితంగా ఉండాలి.ప్రతి కుటుంబంలో విద్యావంతులకు ఉపాధి ఉండాలి.ప్రజలకు సంక్షేమం చేయాలంటే రాష్ట్ర సంపద సృష్టి అత్యంత కీలకం.రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సీఎం లాంటి ఖచ్చితమైన ప్రణాళికలు రచించే నాయకుడు రాష్ట్రానికి కావాలి విద్యావంతులకు యువకులకు ఉపాధి కల్పించాలంటే జాతీయ అంతర్జాతీయ పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను ఆకర్షించాలి. తద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవాలంటే దేశంలోనే ఏకైక విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అవసరం అని ప్రజలు తీర్పు ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సుపరిపాలన కార్యక్రమంలో ఏర్పేడు మండలం నాయకులు

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి, ఈ సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలకి వివరించి, రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతో సాధ్యమవుతుందని తెలియజేసిన ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, పేరం ధనంజయులునాయుడు, రవి నాయుడు, గుణయాదవ్, రాచేతి సుబ్రహ్మణ్యం, క్రిష్ణప్ప మొదలియార్, శివాజిరెడ్డి, మహేష్ రెడ్డి, గోపాలరెడ్డి, మునెయ్య, గురువారెడ్డి, సుధాకరరెడ్డి, జయ చంద్ర రెడ్డి, ధర్మారెడ్డి, శివయ్య, శీను, డాక్టర్ మునెయ్య, బాలకృష్ణ, కృష్ణవేణి, హంస, సీతాపతి ఆచారి, చంద్ర రెడ్డి, శివ,కె సురేంద్ర రెడ్డి, కుమారస్వామి, హరి, శీను, రామయ్య, నాదముని రెడ్డి, జి సుబ్బు యాదవ్,గంగిరెడ్డి, టి శేఖర్, సుధాకర్ నాయుడు, దినకర్, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అంజిమేడు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

